క్లుప్తంగా

డీసీసీబీ చైర్మన్‌కు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



ఐనవోలు : డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును మండల కేంద్రంలోని ఆయన నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగే రవీందర్‌రావును డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, రాజశేఖర్, మాజీ ఆలయ చైర్మన్ మునిగాల సంపత్‌కుమార్, వడిచర్ల శ్రీనివాస్, దేవదాసు వేర్వేరుగా పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు..

నడికూడ : మండలంలోని కొకొండ గ్రామానికి చెందిన ముక్కెర కొమురమ్మ, నర్సక్కపల్లికి చెందిన బండి ప్రవీణ్, రాయపర్తికి చెందిన పున్నం బొందయ్య మృతి చెందగా వారి కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. తొలుత మృతదేహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



భీమదేవరపల్లి : మండలంలోని కొప్పూర్ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని పెర్కపల్లికి చెందిన లక్కర్సు అరవింద్ (26) మృతి చెందాడు. అరవింద్ హుజురాబాద్‌లో మెడికల్ షాపులో వర్కర్‌గా పని చేస్తున్నట్టు తెలిసింది. ఈనెల 25న హుజురాబాద్ నుంచి కొత్తకొండకు వెళ్లి వస్తుండగా అతడి ద్విచక్ర వాహనం రోడ్డు సమీపంలోని చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో అరవింద్ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పరకాల : ఆర్‌ఎంపీ, పీఎంపీల సంక్షేమ సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఎనలేని సేవలు అందిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పైడిపాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దొమ్మటి బాబురావు, యాకూబ్, దిండిగా రజనీకాంత్, పరమేశ్వర్, గందె శ్రీనివాస్, పోటిల రాజు, డి.కుమారస్వామి, బి.సదన్‌కుమార్, మసూద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



కమలాపూర్ : మండలంలోని శ్రీరాముల పల్లికి చెందిన కోరం అజయ్ అదృశ్యమైనట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఈనెల 25న సాయంత్రం నుంచి అజయ్ కనిపించకుండా పోయాడు. అతడి సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండగా ఆచూకీ లభించకపోవడంతో అతి తండ్రి రాంరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అంబేడ్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



అధ్యక్షుడిగా ఎన్నికైన జన్ను వినయ్

దామెర : మండలంలోని ఊరుగొండ అంబేడ్కర్ యువజన సంఘం కమిటీని గౌరవ అధ్యక్షులు జన్ను సాంబయ్య, జన్ను విద్యాసాగర్, గౌరవ సలహాదార్లు జన్ను రమేష్, నల్ల మురళీ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జన్ను వినయ్, ప్రధాన కార్యదర్శిగా నల్ల మహేష్, ఉపాధ్యక్షులుగా పాలెపాక రాజుకుమార్, నల్ల ప్రణయ్, సహాయ కార్యదర్శిగా జన్ను అరుణ్, కోశాధికారిగా అక్కెళ్ల శ్రీకాంత్, ప్రచార కార్యదర్శులుగా బొక్క సందీప్, జన్ను రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వినయ్ మాట్లాడారు. సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని చెప్పారు.

శాయంపేటలో...



నడికూడలో..



ఐనవోలులో...



ఎల్కతుర్తిలో..





పరకాల : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాలోని పరకాల, శాయంపేట, నడికూడ, దామెర, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, శాయంపేట, ఆత్మకూరు,ఐనవోలు, తదితర మండలాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే ధర్మారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు జెండా ఎగురవేసి ప్రసంగించారు.

– సాక్షి నెట్‌వర్క్



దామెరలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



భీమదేవరపల్లిలో..



కమలాపూర్‌లో..



పరకాల.. జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ అనిత



వేలేరులో జెండా ఎగురవేస్తున్న ఎస్సై నవీన్



ఆత్మకూరు : గణతంత్ర వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు



ధర్మసాగర్‌లో..

కాంగ్రెస్‌తోనే ప్రజలందరికీ న్యాయం

కమలాపూర్ : కాంగ్రెస్‌తోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండపు చరణ్ పటేల్ స్పష్టం చేశారు. ‘హాత్ సే హాత్ జోడో’ యాత్రను మండల కేంద్రంలో గురువారం ఆయన ప్రారంభించి ఆ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని, హాత్ సే హాత్ జోడో యాత్ర కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చరణ్ పటేల్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన, ప్రజాకాంక్ష మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ సొంతమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా పని చేసిందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను విస్మరించాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఆ పార్టీ అనుబంధ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తొటం రవీందర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దేశిని అయిలయ్యగౌడ్, నాయకులు ప్రసాద్, కిన్నెర కృష్ణమూర్తి, కొండ రమేష్, సముద్రాల కృష్ణ, ఓదెలు, వీరేశం, శ్రీనివాస్, మనీష్‌గౌడ్, బొంకూరి కుమార్, లింగయ్య, తాజ్, రాకేష్, హోళీ, రవిచంద్ర, రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.



యాత్ర కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

అభివృద్ధికి ఆకర్శితులై చేరికలు : చల్లా



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ధర్మారెడ్డి

దామెర : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్శితులై పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే నివాసంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. బీజేపీ నాయకుల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని చెప్పారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో పెండ్లి సుధాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, సుంకరి సుమన్, మైల అనిల్, శేషు, బాబు అనిల్, కావటి కిరణ్, పెండ్లి శ్రీకాంత్, బాసు రాకేష్, సుంకరి రాజు, పిండి శంకర్, స్వామి, బాసు ప్రసాద్, సంపత్, తుత్తురు దినేష్ తదితరులున్నారు.

భాస్కర్‌రావు కృషి అభినందనీయం

● హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

భీమదేవరపల్లి : విద్యాభివృద్ధిలో కావేరీ సీడ్స్ అధినేత గుండావరం భాస్కర్‌రావు చేస్తున్న కృషి అభినందనీయమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గట్లనర్సింగపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు రూ.1.30 లక్షల విలువైన క్రీడా దుస్తులు, సామగ్రిని భాస్కర్‌రావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడారు. భాస్కర్‌రావు గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ అన్నిదానల్లో కంటే విద్యాదానం గొప్పదన్నారు. కావేరీ సీడ్స్ అధినేత గుండావరం భాస్కర్‌రావు మాట్లాడుతూ దానం చేయడంలోనున్న ఎనలేని సంతృప్తి ఉందన్నారు. ప్రొఫెసర్ శమిత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, జెడ్పీటీసీ వంగ రవి, బీఆర్‌ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మార్పాటి మహేందర్‌రెడ్డి, నాయకులు నవాబ్‌పాషా, సంగ సంపత్, కుమారస్వామి, రాంగోపాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, అశోక్, అనుష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

కమలాపూర్ : ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు మండల కేంద్రంలో పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కోకన్వీనర్ మాట్ల రమేష్ మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్‌ఎస్‌కు కోవర్టుగా పని చేసి దొడ్డి దారిన ఎమ్మెల్సీ పదవి పొందాడని ధ్వజమెత్తారు. ఇటీవల కౌశిక్‌రెడ్డి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌పై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మహిళ, గవర్నర్ అయిన తమిళిసైపై నీచంగా మాట్లాడిన క్రమంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆ పార్టీ అధికార ప్రతినిధి తుమ్మ శోభన్‌బాబు, ప్రధాన కార్యదర్శి కొండం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండి సంపత్, కొలుగూరి రాజ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు నాసని రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెంద్యాల ప్రభాకర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కొలిపాక తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేస్తున్న నాయకులు

‘రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం’

ఆత్మకూరు : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు బీఆర్‌ఎస్ పార్టీ చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షుడు పరికిరాల వాసు, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, నాయకులు పర్వతగిరి రాజు, కుమారస్వామి, తిరుపతి, పూజారి రాము, రేవూరి జయపాల్‌రెడ్డి, అలువాల రవి, చిమ్మని దేవరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై ‘కేంద్రానికి’ చిత్తశుద్ధి కరువు

ఐనవోలు : కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి కరువైందని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షుడు ముమ్మిడి శ్రీకాంత్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బైక్, ట్రాక్టర్ ర్యాలీని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, తదితర అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తదనంతరం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, కేరళ ప్రభుత్వ తరహాలో పార్లమెంట్‌లో రైతు రుణముక్తి చట్టాన్ని ఆమోదించి అమల్లోకి తేవాలని, పెట్టుబడికి 50 శాతం అదనంగా లభించేలా కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి పర్వతాలు మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించే విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి మేకిరి మోహన్‌రావు, నాయకులు మడిగె నాగరాజు, గుండెకారి మహేందర్, నారాయణరెడ్డి, కవిత, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



బైక్, ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభిస్తున్న శ్రీకాంత్

రాజ్యాంగం అమలులో పాలకుల విఫలం

ధర్మసాగర్ : రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ విమర్శించారు. మండలంలోని నారాయణగిరి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 73 ఏళ్లు గడిచినా రాజ్యాంగంలోని లక్ష్యాలు నెరవేరలేదని తెలిపారు. పాలకుల తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆకాంక్షించారు. పలువురికి పార్టీ సభ్యత్వాలు అందజేశారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఏ.ధర్మారెడ్డి, సహాయ కార్యదర్శిగా చంద్రయ్య ఎన్నికయ్యారు.

హైస్కూల్‌కు టీవీ బహూకరణ

ధర్మసాగర్ : మండలంలోని తాటికాయల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌కు అందులో 2003–04 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బాస్క సదయ్య, బొల్లెపాక రాజేష్, పెసరు సురేష్, సదాజ్యోతి రూ.33,500 విలువైన టీవీని గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు సర్పంచ్ పెసరు రమేష్, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తారాబాయి, సదానందంలను ఘనంగా సన్మానించి మెమెంటోలు అందచేశారు. అలాగే పూర్వ విద్యార్థులను సర్పంచ్‌తోపాటు హెచ్‌ఎంలు, గ్రామ ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ, హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, సదానందం, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ కుమారస్వామి, గ్రామ పెద్దలు బొల్లెపాక కుమార్, పెసరు బొందయ్య, యూత్ అధ్యక్షుడు ఎర్ర రవి, బొల్లెపాక నర్సయ్య, ఎర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల అందజేత

ధర్మసాగర్ (వేలేరు) : వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 230 మంది విద్యార్థులకు ఆ గ్రామ ఉపసర్పంచ్ రఘునాయకుల శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి వారి తండ్రి మాధవరెడ్డి జ్ఞాపకార్థం గురువారం రూ.2 లక్షల విలువైన డ్రెస్సులు అందించి ఔదార్యం చాటారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. పాఠశాలకు, విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మ్యాక రవీందర్, ఎంపీటీసీ జల్తార్ సంపత్, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ జానీ, రవీందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



డ్రెస్సులు పంపిణీ చేస్తున్న శ్రీధర్‌రెడ్డి

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

ధర్మసాగర్ : పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ ఒంటేరు రమేష్ అన్నారు. మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు ఆ పాఠశాలలో 1996–97 విద్యా సంవత్సరంలో 10 తరగతి చదివిన విద్యార్థులు శేరి రాజేశ్వర్‌రెడ్డి, బత్తిని రాజ్‌కుమార్, మునిగాల రాజు, విజ్జగిరి రవీందర్, నీల లింగయ్య కలిసి రూ.35 వేల విలువైన సీసీ కెమెరాలు అందజేయగా వాటిని మాజీ ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి మండల అధ్యక్షుడు తోట నాగరాజు, మాజీ ఎంపీపీ రాజారపు యాదగిరిలతో కలిసి సీఐ రమేష్ గురువారం ప్రారంభించి మాట్లాడారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పూర్వవిద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకారపు నాగయ్య, హైస్కూల్ ఎస్‌ఎంసీ చైర్మన్ మామిడాల కిశోర్, సోమ అమర్‌నాథ్, కలకోటి సాంబయ్య, జిట్ట కుమారస్వామి, యాట నాగరాజు, పుంద్రు ప్రతాప్‌రెడ్డి, లింగారెడ్డి, నేరేళ్ల జనార్దన్, పెంజర్ల రాజ్‌కుమార్, గోదల నాగరాజు, మునిగాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ

బీఆర్‌ఎస్ తప్పుడు విధానాలను ఎండగట్టాలి

శాయంపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని బీజేపీ పార్లమెంటరీ విస్తారక్ రఘురాం ఆ పార్టీ శ్రేణులకు సూచించారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మండల పదాధికారుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బూత్, మోర్చా కమిటీలు వేయాలని, సభ్యులు పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించాలని సూచించారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిళి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కానుగుల నాగరాజు, నాయకులు రమేష్, మురళీ, సత్యనారాయణ, రామకృష్ణ, రవి, దేవరాజ్, విద్యాసాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం



కమలాపూర్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన వాయిస్ ఆఫ్ యూత్ ఆధ్వర్యంలో యువకులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు మౌటం మురళీకృష్ణ మాట్లాడారు. రక్తదానాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. రక్తదాతలకు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు రజనీకర్, మౌటం శివకుమార్, గుల్ల సుమంత్, గందసిరి అనిల్, పుల్ల రాజేష్, పుల్ల అన్వేష్, పుల్ల రితిక, తెప్ప రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువు, సంస్కారం అవసరం

పరకాల : విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం అవసరమని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల సమితి అధ్యక్షుడు నాగబండి విద్యాసాగర్ తెలిపారు. వసంత పంచమి సందర్భంగా ఆ పాఠశాలలో గురువారం నిర్వహించిన సాముహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటపాటలు, సంస్కృతి, సంప్రదాయాలు, సంసారాలు నేర్చుకోవాలని సూచించారు. సంస్కారం లేని చదువుతో ప్రయోజనం ఉండదనే విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు మేకల సంపత్, కోశాధికారి చంద్రమోహన్, పావుశెట్టి శేషు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1 నుంచి మినీ అగ్రంపహాడ్ జాతర



ఆత్మకూరు : ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క–సారలమ్మ మినీ జాతర కొనసాగుతుందని ఈఓ శేషగిరి తెలిపారు. జాతర ప్రాంగణంలో సమ్మక్క–సారలమ్మ గద్దెలకు గురువారం ఆయన మొక్కులు చెల్లించారు. జాతర ప్రమాదేశంలో చలువ పదిళ్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మినీ జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జాతరకు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. నీటి సదుపాయం కల్పించామని, పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయని, విద్యుత్ దీపాలతోపాటు హుండీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను నిర్వహిస్తామన్నారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పూజారులు గోనెల సారంగపాణి, గోనెల వెంకన్న, గుల్లపెల్లి సాంబశివరావు, సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.